



సంక్షేమ పథకాలతోనే పేదల అభ్యున్నతి

రెంటచింతలలో గడప గడపకు మన ప్రభుత్వంలో విప్ పీఆర్కే




గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పీఆర్కే

రెంటచింతల: రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతి కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపుతున్నారని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 42వ సచివాలయంలో 169వ రోజు శుక్రవారం రెంటచింతల గ్రామంలో రామకృష్ణారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రతి గడప నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ప్రతి గడపకు వెళ్లి ఆయా కుటుంబాలకు ఏయే పథకం ద్వారా ఎంత మేర లబ్ధి చేకూరిందో వివరిస్తూ మీ చల్లని ఆశీస్సులు, దీవెనలు సీఎం జగన్‌కు అందించాలని కోరారు. నాలుగున్నరేళ్ల జగనన్న పాలనలో దాదాపు రెండు సంవత్సరాల పాటు కరోనా కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు మంచి పరిపాలన అందించిన ఘనత దేశంలో సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్లను పంపిణీ చేస్తూ వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఒక్కొక్క కుటుంబం మొత్తం ఎంత లబ్ధిపొందిందో వివరించి మీరు ఎప్పుడూ జగనన్నకు తోడుగా ఉండాలన్నారు. గ్రామంలో ఇలా ప్రతి కుటుంబం రూ.80 వేల నుంచి రూ.4.50 లక్షల వరకు లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు. రెంటచింతల గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.57 కోట్లు అందజేశాం. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు ఎన్నో పథకాలను ఈ నాలుగున్నరేళ్లలో సీఎం జగన్ అమలు పరిచారన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలలో అవినీతికి తావులేకుండా సుపరిపాలన చేస్తున్నా ప్రతిపక్షాలు నోటికొచ్చినట్లు అబద్ధాలు చెప్పడం వారి నీచరాజకీయాలకు నిదర్శనమన్నారు. ముందుగా కాలనీలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ నుంచి గ్రామ పురవీధులలో భారీ ర్యాలీగా వెళ్లి ప్రధాన రహదారి వెంబడి, ఆనంద్ పేట కాలనీలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, పార్టీ నేతలు పులి ఓబుల్‌రెడ్డి, జి. బ్రహ్మారెడ్డి, జి.శ్రీనివాసరెడ్డి, పులి గంగిరెడ్డి, చంతా కోటిరెడ్డి, గుజ్జుల నాసర్‌రెడ్డి 2 వేల మంది పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ పూజల పుష్పావతిరామయ్య, ఉప సర్పంచ్ పేర్ల చౌడమ్మ, జెడ్పీ వైస్ చైర్మన్ శౌంరిరెడ్డి నర్సిరెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, పార్టీ జిల్లా కార్యదర్శి పల్లెర్ల సత్య వెంకట రామిరెడ్డి(రాంబాబు), జిల్లా వ్యవసాయ సలహా సంఘం కమిటీ చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్ రెడ్డి, దుర్గిమార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, పార్టీ నేతలు మోర్త ఉమ, ఏరువ విజయ్ రెడ్డి, బొద్దూరి బ్రహ్మారెడ్డి, కొమ్మారెడ్డి మర్రెడ్డి, తుమ్మా ఇన్నారెడ్డి, బి.సంపూర్ణమ్మ, పమ్మి సీతారామిరెడ్డి, మోదుగు శ్రీనివాస రెడ్డి, పల్లెర్ల శ్రీనివాసరెడ్డి, కట్టమూరి శ్రీనివాసరావు, ఏరువ ప్రతాప్‌రెడ్డి, పేర్ల ముత్తయ్య, మర్రి లూర్దురాజు, గుజ్జుల సైదారెడ్డి, యేలూరి సత్యం, నాళం చినబాబు, డేగల సంసోన్ పీఆర్‌పీతఈ పాశం శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.
















సంక్షేమం అభివృద్ధిలో ఏపీ ముందంజ

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి



ఉత్తమ ఉపాధ్యాయురాలు దస్తగిరమ్మను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ జంగా


దాచేపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల భవిష్యత్‌కు బంగారుబాటలు వేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని గామాలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌ను శుక్రవారం సందర్శించారు. నాడు– నేడు ద్వారా పాఠశాలలో జరిగిన అభివృద్ధి పనులు పరిశీలించారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న దస్తగిరమ్మను సన్మానించారు. ఎమ్మెల్సీ జంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి ఆహ్లాదకర వాతావరణం కల్పించారని చెప్పారు. పిల్లల హాజరుశాతం బాగా పెరిగిందని పేర్కొన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువుకునే వారంతా ప్రభుత్వ పాఠశాలల వైపు చూస్తున్నారని వివరించారు. ఒక వైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమ పథకాల అమలులో ఏపీ ముందంజలో ఉందని చెప్పారు. ఎమ్మెల్సీ వెంట జెడ్పీటీసీ సభ్యుడు జంగా వెంకటకోటయ్య, సర్పంచి జంగా సురేష్, ఎంపీటీసీ సభ్యుడు షేక్ ఆదాంసాహెబ్, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ చాప శేషయ్య పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు

గురజాల : శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని కృష్ణాష్టమి వేడుకలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. స్థానిక నగర పంచాయతీలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో చిన్న పాలకేంద్రం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, సిద్దాడపు మురారి, మువ్వా మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని పులిపాడు గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా వేడుకలు నిర్వహించారు.

రెంటచింతల: స్థానిక ఆరోగ్యపురం కాలనీలోని శ్రీ కృష్ణుని ఆలయంలో గురువారం సాయంత్రం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ బీసీ రాష్ట్ర విభాగం అధ్యక్షులు జంగా కృష్ణ మూర్తి ఆలయ అర్చకులు ఓరుగంటి మారుతీశర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కృష్ణ భగవానుడు తనచల్లని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు అందించాలని కోరుకున్నట్లు తెలిపారు. ముందుగా ఆయనకు ఎండోమెంట్ సత్తెనపల్లి ఇన్‌స్పెక్టర్ లీలావతి, ఈవో గాదె రామిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. సెయింట్ జోసెఫ్స్ ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు బంగారు కోటయ్యచారి తన భార్య మహాలక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా రూ. 18,500 విలువైన ఇన్వర్టర్ బ్యాటరీని శ్రీ కృష్ణుని ఆలయానికి విరాళంగా అందజేశారు.













పీహెచ్‌సీలలో వైద్య సేవలపై సంతృప్తి

పీహెచ్‌సీ, కేజీబీవీలను సందర్శించిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మావతి

కారెంపూడి: పీహెచ్‌సీల ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక పీహెచ్‌సీని ఆమె సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలపై విచారణ చేశారు. గతం కంటే చాలా మెరుగైన వైద్యం తమకు అందుతోందని గతంలో డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉండేవారు కాదని, మందులు కూడా దొరికేవి కాదని ప్రస్తుతం అంతా బాగుందని రోగులు వివరించారు. బీపీ, సుగర్ లాంటి మందులు గ్రామంలోనే అందుతున్నాయని చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎంతో కాలంగా పేదల వైద్యం పట్ల ఉన్న అసంతృప్తి తొలగిపోతోందని పద్మావతి ఈ సందర్భంగా సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ వైద్యాధికారి బి.దుర్గారావు, వైద్య సిబ్బందిని అభినందించారు. అనంతరం స్థానిక వినుకొండ రోడ్డులోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాన్ని రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులతో సమావేశమై మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, అనారోగ్య సమయంలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఆహారం ఎలా ఉంది తదితర విషయాలపై ఆరా తీశారు. అంతా బాగానే ఉందని విద్యార్థినులు తెలిపారు. ఇంకా మెరుగైన పర్యవేక్షణ సంక్షేమం కోసం పాఠశాలలో ఆరోగ్య కమిటీ, పాఠశాల పారిశుద్ధ్య కమిటీలు ఏర్పాటు చేయాలని అలాగే ప్రాథమిక చికిత్సకు సంబంధించిన కిట్‌లను అందుబాటులో ఉంచాలని ప్రిన్సిపాల్ షేక్ అఫ్రీన్‌ను ఆదేశించారు. పర్యటనలో తహసీల్దార్ జి.శ్రీనివాస్, సీడీపీఓ లీలావతి, సూపర్ వైజర్ నాగేంద్రం పాల్గొన్నారు.


కారెంపూడి పీహెచ్‌సీ సందర్శనలో డాక్టర్లు సిబ్బందితో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మావతి, తహసీల్దార్ శ్రీనివాస్,

ఎమ్మెల్యే కాసు జన్మదిన వేడుకలు

పిడుగురాళ్ల: పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని బాణసంచా కాల్చుతూ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొట్టిముక్కల మట్టారెడ్డి, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన సంయుక్త కార్యదర్శి మిట్ట జంగమయ, పల్నాడు జిల్లా ఏఎన్‌సీ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు నరబోయిన శ్రీనివాసరావు, బూషి కోటి(పెట్రోల్ బంకు కోటి), బీసీ సెల్ అధ్యక్షులు కందులూరి శివయ్య, వజ్రాల శ్రీనివాసరెడ్డి, రుద్రపాటి హుస్సేన్, బద్దూరి గోవర్ధన్‌రెడ్డి, బద్దూరి రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



హస్తకళాకారులకు అవగాహన సదస్సు

- కొత్తూరులో హస్తకళ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు
- టెక్స్‌టైల్ అండ్ హ్యాండిక్రాఫ్ట్ ఏపీ అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణలక్ష్మి



మాతాసరోవర్‌లో హస్తకళాకారుల సదస్సులో మాట్లాడుతున్న అపర్ణలక్ష్మి

విజయపురిసౌత్: మాచర్ల మండలం కొత్తూరు గ్రామంలో హస్తకళ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర టెక్స్‌టైల్ అండ్ హ్యాండిక్రాఫ్ట్ ఏపీ అసిస్టెంట్ డైరెక్టర్ వి.అపర్ణలక్ష్మి అన్నారు. శుక్రవారం విజయపురిసౌత్‌లోని మాతాసరోవర్‌లో ఇక్కత్(టై అండ్ డై)పై హస్తకళాకారులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణలక్ష్మి మాట్లాడుతూ కొత్తూరులో హస్తకళ పరిశ్రమను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. త్వరలోనే కొత్తూరు క్లస్టర్‌లో ఆర్ట్స్ అండ్ డిజైన్స్‌పై ప్రత్యేక శిక్షణా తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. కొత్తూరు వద్ద హస్తకళ పరిశ్రమ పేరుతో ఆర్చిని ఏర్పాటు చేసి హ్యాండిక్రాఫ్ట్స్‌లో స్టాల్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. అనంతరం ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ అశోక్ హస్తకళాకారులకు ముద్రలోన్ గురించి వివరించి అర్హులైన వారికి లోన్ అందిస్తామని తెలిపారు. అనంతరం హస్తకళాకారులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐటీ కో కన్సల్టెంట్ పీడీ సుధీర్, విలేజ్ ఎల్డర్ పున్నా కృష్ణమూర్తి, వీవర్స్ సొసైటీ మాజీ ప్రెసిడెంట్ వి.రామారావు, శ్రీకాకుళం రిసోర్స్ పర్సన్ వి.అనిల్‌కుమార్, హైదరాబాద్ రిసోర్స్ పర్సన్ వి.సందీప్ తదితరులు పాల్గొన్నారు.




దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని

దాచేపల్లి : శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం, శ్రీ వీర్ల అంకమ్మతల్లి దేవాలయంలో అమ్మవార్లకు ప్రత్యేకంగా అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారి ప్రసాదంను అందించారు.


ప్రత్యేక అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు



నేడు జాతీయ లోక్‌అదాలత్

నరసరావుపేట టౌన్: జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జాతీయ లోక్‌అదాలత్ శనివారం నిర్వహించనున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 13వ అదనపు జిల్లా కోర్టు ఇన్‌చార్జి న్యాయమూర్తి పి.వి.ఎస్.సత్యనారాయణ మూర్తి శుక్రవారం తెలిపారు. అదాలత్‌లో రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులతో పాటు సివిల్ కేసులు పరిష్కరించనున్నట్లు చెప్పారు.

మనస్థాపంతో భర్త ఆత్మహత్య

గురజాల : భార్య కాపురానికి రాలేదని మనస్థాపం చెంది భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గురజాల మండలం మాడుగుల గ్రామానికి చెందిన లక్ష్మీశ్రావణికి గొల్లపూడికి చెందిన బి.సాయి కుమార్(35)కు పన్నెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. గత కొద్ది రోజులుగా భార్యభర్తల మధ్య వివాదం చోటుచేసుకోవడంతో లక్ష్మీ శ్రావణి పుట్టింటికి మాడుగుల వెళ్లిపోయింది. భర్త బి.సాయి కుమార్ కాపురానికి రావాలని అడిగినా మనస్సు బాగోలేదు నాలుగురోజులు ఆగి వస్తానని చెప్పింది. దీంతో భర్త సాయి కుమార్ మనస్థాపంకు గురై గురువారం మధ్యాహ్నం గొల్లపూడిలో ఇంటిలో శరీరంపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. వీరికి ఇద్దరు మగ సంతానం. కాగా, కుటుంబసభ్యులు గమనించి గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందినట్లు తెలిపారు. సీఐ కె.ప్రభాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్టేట్ టు నేషనల్స్ ..

కారెంపూడి: జాతీయ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు కారెంపూడి ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పీజీటీ ఇంగ్లిష్ అధ్యాపకుడు డాక్టర్ బోరుగడ్డ రవికుమార్ ఎంపికయ్యారు. విజయవాడలో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో రవికుమార్ ఆడి సత్తా చాటి మన రాష్ట్రం నుంచి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. విజయవాడలో శుక్రవారం జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో రవికుమార్ సత్తా చాటి నేషనల్స్‌కు ఎంపికయ్యారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులు ఈ పోటీలలో పాల్గొన్నారు. రవికుమార్ జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.నయోమి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.





న్యాయవాదులు విధుల బహిష్కరణ

ఉత్తరప్రదేశ్‌లో న్యాయవాదులపై పోలీసుల లాఠీచార్జ్‌కు నిరసనగా

గురజాల : న్యాయవాదులు శుక్రవారం విధులకు గైర్హాజరయ్యారు. ఇటీవల ఉత్తరప్రదేశ్ న్యాయవాదులపై అకారణంగా హాపూర్ పోలీసులు లాఠీచార్జ్ చేసినందుకు గాను నిరసనగా శుక్రవారం విధులను హాజరుకాలేదని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ జానీబాషా అన్నారు. ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై ఇటువంటి దాడులు మరలా ఎక్కడా పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రామిరెడ్డి, కర్రా చిన కోటేశ్వరరావు, కత్తి చలమరాజు, ఉల్లి శ్రావణ్‌కుమార్, కె.ప్రభుదాసు, ఎస్.శ్యామలాదేవి, బి.జ్ఞానసుందరి, చాగంటి సురేష్, గురుప్రసాద్, పి.సురేష్, డి.లింగరాజు తదితరులున్నారు.

సత్రశాల దేవస్థానం ఆదాయం రూ.95,727

రెంటచింతల: మండలంలోని సత్రశాల వద్ద వేంచేసిన ప్రముఖ పురాతన ఆలయం శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దేవస్థానం హుండీ లెక్కించగా ఆరు నెలలకు గాను రూ.95,727 ఆదాయం వచ్చినట్లు ఎండోమెంట్ సత్తెనపల్లి ఇన్‌స్పెక్టర్ లీలావతి, ఈవో గాదె రామిరెడ్డి శుక్రవారం తెలిపారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొద్దూరి బ్రహ్మారెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యుల సమక్షంలో హుండీ లెక్కింపు చేపట్టినట్లు తెలిపారు. స్థానిక శివాలయంలోని హుండీ లెక్కింపును చైర్మన్ పల్లెర్ల లక్ష్మారెడ్డి, అర్చకులు వెల్లటూరి నాగేశ్వరశర్మ సమక్షంలో లెక్కించగా ఆరు నెలలకు రూ.22,170 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

వీర్ల అంకాలమ్మ కుంకుమ బండిని ప్రారంభించిన పీవీఆర్

కారెంపూడి: పల్నాటి వీర్ల అంకాలమ్మ తల్లికి ఆదినారాయణ కాలనీ వాసులు శుక్రవారం కట్టిన కుంకుమ బండిని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ పిన్నెల్లి వెంకటరామిరెడ్డి (పీవీఆర్) ప్రారంభించారు. కుంకుమ బండిని ప్రారంభించడానికి విచ్చేసిన పీవీఆర్‌కు చిన్నారులు కోలాట ప్రదర్శనతో ఘన స్వాగతం పలికారు. వెంకటరామిరెడ్డి అంకాలమ్మ కుంకుమ బండికి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరి కాయ కొట్టారు. గ్రామ దేవత చల్లని దీవెనలతో గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని పీవీఆర్ ఆకాంక్షించారు. సందడిగా కోలాహంగా జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమావతు ప్రమీలాబాయి తేజానాయక్, ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య, జిల్లా పార్టీ కార్యదర్శి కొమ్ము చంద్రశేఖర్, పోట్లూరి శ్రీను, మండల పార్టీ కార్యదర్శి పాతూరి రామిరెడ్డి, ట్రస్టు బోర్డ్ చైర్మన్ చల్లా వీర్ల వరప్రసాదరావు, ఎంపీటీసీలు వేముల పద్మలింగయ్య, షేక్ ఆరీఫ్, అంతరగడ్డ ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

